ప్రజాశక్తి

ఆదివారం 19 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మన సుందరయ్య !

కమ్యూనిస్టు ఉద్యమ తలమానికం - సింహపురి సీమ నుంచి ఎగిసిన అరుణ తేజం

సుందరయ్య ... పుచ్చలపల్లి సుందరయ్య! ...సింహపురి సీమ నుండి ఎగిసిన అరుణతేజం మన సుందరయ్య... సమతా శిఖరం... నిలువెత్తు పోరాటం ఆయన! పేదలను సమీకరించి, కష్టాలకు కారణాలు వివరించి, సమరానికి ఉరికించే ఆయన పేరు వింటేనే వర్గశత్రువుకు వణుకు! ఆయనెత్తిన ఎర్రజెండ అంటే వెరుపు! మన గడ్డనుండి కదిలి అరుణపతాకాన్ని రాష్ట్రమంతా రెపరెపలాడించాడు. భూమికోసం.. భుక్తికోసం..వెట్టి చాకిరి విముక్తికోసం సాగిన వీర తెలంగాణ విప్లవ పోరాటమయ్యాడు. అటుపోట్ల కష్టకాలంలో తానే జెండగా నిలిచాడు. పీడిత ప్రజలకు అండగా నిలిచాడు. అందుకే ఆయన పేరు పోరాటానికి చిరునా మాగా మారింది! ఆయన చూపిన మార్గం భారత విప్లవానికి దిక్సూచి అయింది. నెల్లూరు జిల్లాలోని విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో 1913 మే 1న భూస్వామ్య కుటుంబంలో సుందరయ్య జన్మించారు. చివరి వరకు కార్మికులు, కష్టజీవులు, పేద ప్రజల కోసం జీవించారు. 1985 మే 19న అస్తమించారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ కమ్యూనిస్టు... దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత...సిపిఎం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి.. ఆయన ప్రస్థానం సింహపురి నుండే మొదలు కావడం ఈ గడ్డకు గర్వకారణం. అప్పుడు.. ఇప్పుడు జనం మెచ్చిన నేతల్లో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆయన గురించి...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పుచ్చలపల్లి సుందరయ్య ఈ పేరు వింటే ఉద్యమకారులకు చైతన్యం, సాధారణ ప్రజలకు స్ఫూర్తి.. రాజకీయ నేతలకు మార్గదర్శి . కోట్లాదిమందికి విప్లవ జ్యోతి. . చివరి రక్తపుబొట్టు వరకు ఎర్రజెండాను దేశవ్యాపితంగా రెపరెపలాడించిన సింహపురి ముద్దుబిడ్డ. భరత మాత ప్రియ పుత్రుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య. నిరాడంబ రతకు ఆయన నిలువుటద్దం..నిత్య అధ్యయన శీలి. క్రమశిక్షణకు పెట్టింది పేరు.. అపార విజ్ఞానవంతుడు.. తెల్లటి దుస్తులతో నిర్మలంగా కనించే విప్లవమూర్తి. నెల్లూరు జిల్లాలోని భూస్వామ్య కుటుంబంలో విడవ లూరు మండలం అలగానిపాడు గ్రామంలో పుచ్చలపల్లి శేషమ్మ, వెంకట రామిరెడ్డి దంపతులకు 1913 మే 1న జన్మిం చారు. బాల్యం నుండే అభ్యుదయ భావాలు న్నాయి. అమీర్ హైదర్‌ఖాన్ ప్రోత్సాహం, స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమం వైపు అడుగు లేశారు. తన తుది శ్వాసవరకు పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం పోరాడారు. విశాలాంధ్రలో ప్రజా రాజ్యం రావాలని సుందరయ్య ఆశించారు.



పుచ్చలపల్లి సుందరయ్య

పురిటిగడ్డ నుంచే ఉద్యమం..!

సుందరయ్య తన స్వగ్రామం నుంచే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 13 సంవత్సరాల పసిప్రాయంలో ప్రజల కోసం పెద్దలను ఎదిరించి నిలిచారు. చిన్ననాడే స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి పెంపొదించుకున్నారు.. కళ్లముందు జరిగే అన్యాయాన్ని ఎదిరించడం అలవర్చుకున్నారు. గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించారు. వ్యవసాయ కార్మికులకు న్యాయమైన కూలీ సాధించాలని 1936లో అలగానిపాడు కూలీ సంరక్షణ సంఘం ఏర్పాటు చేశారు. విడవ లూరు, కొడవలూరు, కోవూరుతోపాటు నెల్లూరు జిల్లా వ్యాపితంగా , అటు తరువాత ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశవ్యాపితంగా విస్తరించి వ్యవసాయ కార్మిక సంఘం నిర్మించారు. ఆ సంఘం ఇప్పుడు దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికులకు అండగా అతి పెద్ద సంఘంగా ఏర్పడింది. సుందరయ్య సోదరుడు డాక్టర్ రామ చంద్రారెడ్డి అన్నబాటలోనే నడిచారు. పేద ప్రజల పట్ల ప్రేమానురాగాలు పెంపొం దించుకొని ప్రజల మనుషులుగా మారిపోయారు. సుందరయ్య రష్యా సోషలిజం– విప్లవం గురించి అధ్యయనం చేశారు. అమీర్ హైదర్‌ఖాన్ సుందరయ్యను ఎంతగానో ప్రోత్సహించి కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి బాటలు వేసేలా చేశారు. ఇప్పటికీ సుందరయ్య చరిత్రను రాజకీయ నేతలు ▶ 2లో



ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛ ఆంధ్ర'

కలెక్టర్ ఓ ఆనంద్



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్, ఎంపి వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలందరి భాగస్వామ్యంతో, అధికారుల సహకారంతోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర సాకారమౌతుందని కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం నగరంలోని వి ఆర్ సి సెంటర్ నుంచి మద్రాస్ బస్టాండ్ మీదుగా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపివేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రారంభించారు. మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు భారీగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 722 గ్రామ పంచాయతీలతో పాటు అన్ని మున్సిపల్ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ప్రత్యేకంగా జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛత పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ఉండాలన్నారు. ▶ 2లో

అవగాహనతో కేన్సర్ దూరం



మాట్లాడుతున్న డాక్టర్ టి లక్ష్మి

ప్రజాశక్తి-నెల్లూరు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యాలయంలో సర్వేకల్ క్యాన్సర్ (గర్భసంచి ముఖ ద్వారం క్యాన్సర్) అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వైద్యశాల చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు టి. లక్ష్మి మాట్లాడుతూ జనవరి నెలను ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేకల్ క్యాన్సర్ (గర్భసంచి ముఖద్వారం క్యాన్సర్) అవగాహన నెలగా పరిగణించిందన్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్ లలో గర్భసంచి ముఖద్వారం క్యాన్సర్ రెండవ స్థానంలో ఉన్నది. ఈ క్యాన్సర్ 95 శాతం హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వల్ల సంక్రమించునని గుర్తించారన్నారు. ఈ వైరస్ కు ప్రస్తుతం 20 ఏళ్లకు టీకాలు వాడుకలో ఉన్నవి. ఆడవారిలో వచ్చే సర్వైకల్ ▶ 2లో

పలుచోట్ల ఎన్‌టిఆర్ వర్ధంతి

▶ లోపలి పేజీల్లో..

కష్టజీవులు కదిలారు..

▶ 4లో..

బస్సు దగ్ధం తప్పిన ప్రమాదం

▶ 7వ పేజీలో..

నగర డిఎస్‌పిగా సింధు ప్రియ

ప్రజాశక్తి-నెల్లూరు

నగర డిఎస్‌పిగా సింధుప్రియాకు రానున్నారు. ఈ మేరకు ఆమెకు డిజిపి ద్వారకా తిరుమలరావు శుక్రవారం రాత్రి పోస్టింగ్ ఉత్తర్వ్యాలు జారీ చేశారు. ఇప్పటి వరకు నగర డిఎస్‌పిగా పనిచేస్తున్న డి.శ్రీనివాసులరెడ్డిని డిజి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. రాష్టంలోని 25 ప్రాంతాలకు చెందిన డిఎస్‌పిల స్థాన చల కలిగిస్తూ ఉత్తర్వ్యాలు జారీ చేశారు. రేపో, మాపో ఆమె నగరంలో డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సంగం

జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలోని ఫార్మసీ విభాగం డెలివరీ రూం, ల్యాబ్ రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలిచ్చారు. తదుపరి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలోని పరిసరాలలో పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టి ప్రతినెలా మూడవ శనివారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈనెల 20 నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు (14 రోజులు)జరుగు లెప్రసీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తారు. ఆశా కార్యకర్తలచే ఇంటింటికి వెళ్లి లెప్రసీఅనుమానిత లక్షణాలు గల కేసులను గుర్తించి ప్రతి



ఇంటికీ హౌస్ మార్కింగ్ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌పిని సన్మానిస్తున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ఎస్‌పితో 'నుడా' చైర్మన్ భేటి

ప్రజాశక్తి-నెల్లూరు

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎస్‌పి జి.కృష్ణకాంత్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి జి.కృష్ణకాంత్‌కు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు చక్కగా కృషి చేస్తున్నారని ఎస్‌పిని అభినందించారు. ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొచ్చేలా, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ ను చేరువ చెయ్యాలని సూచించారు.

ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు

ఎంఎల్‌ఎ 'ఇంటూరి'కి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - లింగసముద్రం : యర్రారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని ఉట్లవారి పాలెంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని గ్రామస్తులు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు 6.5 లక్షలు వాటర్ ప్లాంట్ నిర్మాణానికి నిధుల మంజూరు చేశారు. వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేసి ఇంటూరి నాగేశ్వరరావు చేత ప్రారంభం చేయించారు. ఆయనకు గ్రామ టిడిపి అధ్యక్షులు ఉట్లపల్లి మాధవ, టిడిపి నాయ కులు రాజారపు మాలకొండయ్య, గ్రామ పెద్దలు కతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రామాలయ నిర్మాణానికి సహకరించాలని నాగేశ్వరరావును గ్రామస్తులు కోరగా ఆయన సాను కూలంగా స్పందించి అందుకు అవసరమైన చర్యలు తీసుకొని రామా లయ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.



సిపిఎం సీనియర్ నాయకులు

రమణారెడ్డికి సతీ వియోగం

ప్రజాశక్తి -గుడ్లూరు

సిపిఎం సీనియర్ నాయకులు కొరిశపాటి రమణ రెడ్డి సతీమణి వెంకటరత్నమ్మ(72) శనివారం మృతి చెందారు. మండల కేంద్రమైన గుడ్లూరులోని రమణారెడ్డి సొంత నివాసంలో ఆయన భార్య వెంకటరత్నం భౌతికాయానికి సిపిఎం నాయకుల బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించింది. ఆమె కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు. సిపిఎం సభ్యులను సానుభూతి పరులను వెంకట రత్నమ్మ ఆదరించారని కొనియాడారు. వెంకటరత్నమ్మకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో శుక్రవారం కందుకూరు వైద్యశాలలో చికిత్స చేయించారు ఆరోగ్యం విషమిం చడంతో శనివారం మధ్యాహ్నం ఆమె కన్నుమూశారు. సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య దామ కష్టయ్య కొమరగిరి అంజయ్య కోటూరు రామచంద్రయ్య ఎం వెంకటేశ్వర్లు తదితరులు ఆమె కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు. శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. సిపిఎం సీనియర్ కామ్రేడ్ కురిసిపాటి రమణారెడ్డి కుమారులు కె బాల్ రెడ్డి కే అంజిరెడ్డి కుమార్తె అరుణ వెల్లడించారు.



కొరిశపాటి వెంకటరత్నమ్మ (ఫైల్)

అవగాహనతో కేన్సర్ దూరం

మొదటి పేజీ తరువాయి

క్యాన్సరే కాకుండా ఈ వైరస్ వలన యోని క్యాన్సర్, పులిపిర్లు, పురుషులలో అంగం క్యాన్సర్లు, నోటి క్యాన్సర్ లు, గొంతు క్యాన్సర్ లు కూడా రావచ్చున్నారు. ఈ టీకాలు తొమ్మిది సంవత్సరాల పైబడిన ఆడపిల్లలకు, మగ పిల్లలకు 15 సంవత్సరాలలోపు రెండుమార్లు, 15 సంవత్సరాలు దాటిన తర్వాత మూడుసార్లు, ఆరు నెలల వ్యవధిలో తీసుకోవాలన్నారు.వివాహిత స్త్రీలకు పురుషులకు కూడా 45 సంవత్సరాల వరకు కూడా వేసుకోవచ్చున్నారు. వివాహిత స్త్రీలందరూ సంవత్సరానికి ఒకసారి లేదా మూడు సంవత్సరాలకు ఒకసారైనా పరీక్షలు చేసుకోవాలని, తెల్ల మైలు పరీక్ష చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడం సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమములో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యమ్. నాగేశ్వర్ రావు , జనరల్ మేనేజర్ ఐ. భక్తవత్సల రెడ్డి . రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతఉషశ్రీ , సర్జికల్ అంకాలజిస్ట్ ఆర్. ఇ. ఎ. ముత్తు , పేథాలజిస్ట్ డా. కె. నందిత , మేనేజింగ్ కమిటీ మెంబర్ వి. విజయకుమార్ రెడ్డి , పేషెంట్ కౌన్సిలర్ జి. కన్యాకుమారి ఉన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛ ఆంధ్ర'

మొదటి పేజీ తరువాయి

మునిసిపల్, పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగులు ప్రతిరోజూ వారి విధులు నిర్వహిస్తూనే ఉంటారని, అయితే సమాజంలోని అన్ని వర్గాలు మన ఇంటిని, మన ఊరిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెలలో మూడో శనివారంనాడు ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా, ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా మీడియా కూడా చొరవ చూపాలన్నారు.పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారని తెలిపారు.ఇంకా నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాట్లాడారు.నాయకులు కేతిరెడ్డి వినోద్ రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్ ఉన్నారు.

కలెక్టరేట్ ఆవరణంలో.. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కషి చేస్తున్నారని జిల్లా రెవిన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు అన్నారు. శనివారం కలెక్టరేట్ లో డిఆర్‌ఓ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వీధులు,డ్రైనేజీలు,నీటి వనరులు వాటర్ ట్యాంకు లు కార్యాలయాలు, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇకపై ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉదయ భాస్కర్ రావు, ఏవో విజయ్ కుమార్, జిల్లా ఖజానా అధికారి గంగాద్రి, డి సి ఓ గురప్ప, సిపిఒ నరసింహులు డి ఐ పి ఆర్ ఓ సదారావు , ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో.. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయసాధనలో భాగంగా, యస్.పి. ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయం, క్యాంప్ ఆఫీస్, ఎస్‌బి, జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ ల యందు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు తమ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యతని, అందరూ భాగస్వాములు కావాలన్నారు.

ముత్తుకూరు మండలంలో..

ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చా రు. శనివారం ఆయన ముత్తుకూరు మండలం పిడతా పోలూరు గ్రామంలో స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఇంకుడు గుంటలో రాళ్లు, ఇసుక వేసి సోక్ పిట్ పనులు ప్రారంభిం చారు. వర్మీ కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించారు. గ్రామస్తులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ గ్రామ ప్రజలు కొంత సమయం కేటాయించి స్వచ్ఛతా కార్యక్ర



కందుకూరులో చీపురులు పట్టి రోడ్లు ఊడుస్తున్న నాయకులు

మాలలో భాగస్వాములు కావాలని కోరారు. శ్మశాన వాటిక మెరక చేయించాలని, రైతులు పంట నిల్వ చేసుకునేందుకు గోడౌన్ నిర్మించాలని స్థానిక నాయకులు కలెక్టర్ ను కోరారు. 15 ఆర్థిక సంఘం నిధులు గ్రామాలకు విడుదల అయ్యాయని వాటితో అవసరమైన పనులు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో నాగమణి, గ్రామ సర్పంచ్ రాజ కుమారి, స్థానిక నాయకులు, శ్రీనివాస్ ,సురేష్ ,పెంచలయ్య, నాగిరెడ్డి ,పొదుపు సంఘాల మహిళలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉంటామని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు చెప్పారు. శనివారం స్వచ్ఛ దివస్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా లింగసముద్రం లోని కోటయ్య సమాధి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరివృభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రంగా లేకపోవడం వల్ల సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు వెలుగు సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం మండల కేంద్రం లో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర నినాదంతో ఎంపిడిఒ ఆదేశాలతో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి రాఘవేంద్ర, వెలుగు ఏపీయం చంద్రశేఖర్,ఉపాధి హామీ ఏపీవో చంద్రయ్య,పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసులు, చంద్రమోహన్,వెలుగు సీసీలు, వీవోయేలు, ఎఫ్ యేలు పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్ : మండలంలోని పొట్లూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండల ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చెత్త నుండి తడి చెత్త పొడి చెత్త



లింగసముద్రంలో..

వేరుచేసి ఎరువుల రూపంలో సంపదలు సష్టించవచ్చని ఈ సంపద వల్ల పంచాయతీలకు సంపద సృష్టి అవుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ , మాజీ శాసనసభ్యులు దివి శివరాం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ



కందుకూరు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో..

మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా జరుగుతున్నా యన్నారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.. ప్రతినెల మూడవ శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు దివి శివరాం మొక్కను నాటారు. మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ ,టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లలో.. సిఎం ఆదేశాలతో ప్రతినెల మూడో శనివారం విధిగా 'స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రారంభించిన 'స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్' కార్యక్రమం కందుకూరు డిఎస్‌పి బాల సుబ్రమణ్యం పర్యవేక్షణలో కందుకూరు , గుడ్లూరు సిఐలు , ఎస్‌ఐ లు,సిబ్బంది అందరూ కలిసి వారి వారి పోలీస్‌స్టేషన్లలో "స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ "కార్యక్రమం నిర్వహించారు. వారి వారి పోలీస్‌స్టేషన్ల పరిసరాలను పరిశుభ్రం చేసుకున్నారు.



గుడ్లూరు రూరల్లో..

మన సుందరయ్య

మొదటి పేజీ తరువాయి


అధ్యయనం చేస్తారంటే ఆయన నిబద్ధత, నిజాయతీ అర్థమవుతుంది. చిన్నపాటి పదవిస్తేనే కోట్ల రూపాయలు సంపాదించుకునే ఈ రోజుల్లో ఆయన తన ఆస్తిని సైతం పేదల కోసం ఖర్చుచేసిన త్యాగజీవి,. పార్లమెంట్‌కు సైకిల్ మీద వెళ్లిన నిరాడంబరుడు మన సుందరయ్య. ఇది ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తి ప్రదాత. శత్రువులు సైతం సుందరయ్య త్యాగనిరతి, నిజాయతీ, నిబద్ధత, గుర్తు చేసుకుంటారంటే అది కమ్యూనిస్టుగా ఆయనకే సాధ్యమైంది. సుందరయ్య విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలి, చూడాలని పోరాటం చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారు. 1942లో విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పుస్తకం రచించారు. సుందరయ్య ఆశించినట్లు తమిళనాడు నుండి రాష్ట్రం విడిపోయి విశాలాంధ్ర ఏర్పడింది. ప్రజా రాజ్యం కోసం సుందరయ్య పనిచేశారు. రాష్ట్రంలోని వనరులు, అభివృద్ధిపై సమగ్ర అవగాహన కలిగిన నేత సుందరయ్య. ఇప్పుడు విశాలాంధ్రను తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లుగా పాలకులు విడదీశారు. అయినా ప్రజల జీవితాల్లో మార్పేమీ లేదు. ప్రజల కష్టాలు తీరాలంటే సుందరయ్య చూపిన బాటలో నడవాల్సిందే! అందుకే తరాలు మారినా, యుగాలు గడిచినా సుందరయ్య ముద్ర ప్రజల్లో ఎప్పటికీ పదిలంగా ఉంది.

6న చలో శ్రీకాకుళం : ఎఐవైఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు శ్రీకాకుళం లో ఫిబ్రవరి 6 నుండి 9 వరకు జరుగుతున్నాయని ఫిబ్రవరి 6న యువత నిరుద్యోగులతో భారీ బహిరంగ సభ కు యువత తరలిరావాలని అఖిల భారతీయ యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కన్వీనర్ షేక్ మున్న పిలుపు నిచ్చారు. శనివారం వెంకటేశ్వర పురం జనార్దన్ రెడ్డి కాలనీ 54 డివిజన్ లోని శాఖ కార్యాలయం వద్ద పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నగర కార్యదర్శి వానల మధు సయ్యద్ సర్దార్ గౌస్ బాషా కాజా ముత్యాలు ఆనంద్ ఉన్నారు.

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 11,75,118 ఆదా యం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కెవి సాగర్ బాబు తెలిపారు. ఆయన శనివారం ఇక్కడ వెల్లడించారు.



పలుచోట్ల ఎన్‌టిఆర్ వర్ధంతి



ి కావలిలో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున దృశ్యం

ప్రజాశక్తి-కావలి.

ఎన్టీఆర్ సేవలు ఎనలేనివని, వారి ఆశయ సాధనకు కావలి తెలుగు దేశం పార్టీ కృషి చేస్తుందని కావలి శాసనసభ్యులు దగుమాటివెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. మాజీముఖ్య మంత్రి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వైకుంఠపురం లోనివిగ్రహానిక ి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రక్తదానం చేసి, అందరినీ రక్తదానం చేసేలాప్రేరేపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణఅధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పాల్గొన్నారు. పెద్దపవని రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహానికి మనవరవి చంద్ర పూలమాలేసి నివాళులర్పించారు.

డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడు వైద్యశాల ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు పద్మశ్రీ డాక్టర్ ఎన్.టి. రామారావు వర్ధంతి సందర్భం గాఆయన చిత్రపటానికి పూలమాల వేస ి నివాళులర్పించారు.య కార్యక్రమంలో లోక్ సత్తా నాయకులు ఎం. మాలకొండారెడ్డి, తోట. వెంకటేశ్వర్లు, షేక్. మస్తాన్, ఆనంద్, రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

మండల కేంద్రమైన కొడవలూరులో శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు ఎన్టీ రామారావు వర్ధంతి టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు కొడవలూరు మండల టిడిపి ఇన్చార్జి ముంగమూరు. శ్రీహరి రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, జీవీఎం శేఖర్ రెడ్డి, జొన్న శివకుమార్ వెంకటేశ్వర నాయుడు, బుజ్జి రెడ్డి, పాటూరు రమేష్, కరకటి మల్లికార్జున, రవికుమార్ రెడ్డి, కేతి .వెంకటరమణారెడ్డి, బడుగు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలు గొప్పవని టిడిపి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను కలిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచిపెట్టి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, ఎం శిరీష, కాకు మహేష్, చే రెడ్డి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు గ్రామంలో తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను షముకుల శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

దేశ సినీ,రాజకీయ రంగాలలో తనదైన శైలిలో వ్యవహరించి చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని నేతలు కొనియాడారు.

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం శనివారం బుచ్చిరెడ్డిపాలెం పట్టణం బెజవాడ గోపాల్ రెడ్డి పార్కు నందు పార్టీ నాయకులు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన నాయకునిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు . పేదల జీవితాలలో సంక్షేమ వెలుగులు ప్రసాదించిన వ్యక్తని అన్నారు. కార్యక్రమంలో నగర మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, బుచ్చి అర్బన్ రూరల్ అధ్యక్షులు ఎన్ వి శేషయ్య, బత్తల హరికష్ణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు

కీర్తిశేషులు ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉలవపాడు లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు ప్రసాద్, రాచగల్లు శివకుమార్, రాయపాటి మహేష్, బడితల సాంబమూర్తి, గంటా కృష్ణ, ఎస్.డి షాజహాన్, అభిమానులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

గోవిందు వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

సిపిఎం నాయకులు, పిఎన్ఎం నాయకుడు గోవిందు వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటని పిఎన్ఎం సీనియర్ నాయకుడు పి.విజయ్ కుమార్ కొనియాడారు.గోవిందు వెంకయ్య 1992లో జరిగిన సారా, అక్షరాస్యత, జిల్లా ఉద్యమాలలో రచయితగా, గాయకుడుగా, సేవలందించిన కళాకారుడని తెలిపారు. దామరమడుగు గ్రామంలో అనారోగ్యంతో కొంతకాలంగాను ఉండి మృతి చెందడం సిపిఎంకు, ప్రజానాట్యమండలికి తీరని లోటన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తాి మన్నారు. గోవిందయ్య కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో గండవరపు శేషయ్య, శ్రీనివాసలు, జక్కా శేషమ్మ, వెంకటరత్నం, కన్నయ్య, సూరిబాబు, మునుస్వామి, సురేష్, మునుస్వామి, చెన్నయ్య, పాల్గొన్నారు



మాట్లాడుతున్న అధికారి

తుంపర సేద్య పరికరాలు రాయితీ

ప్రజాశక్తి-కలిగిరి

రైతులకు బిందు, తుంపర సేద్య పరికరాలను రాయితీపై అందజేస్తున్నట్లు ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసులు తెలిపారు. కలిగిరి-1 సచివాలయంలో మండలంలోని విఏఏలు వీహెచ్ఏలు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఐదు ఎకరాల లోపు రైతులకు 90 శాతం రాయితీ, ఐదు నుంచి పది ఎకరాలలో రైతులకు 70 శాతం రాయితీ అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు ధ్రువపత్రాలతో రైతు సేవ కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మార్చి 31వ తేదీ వరకు పథకం అమల్లో ఉంటుందన్నారు. 10 కంపెనీల ద్వారా రైతులకు పరికరాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కలిగిరి ఏఓ సురేష్ కుమార్, వింజమూరు హెచ్ఓ షహీల్, ఎంఐడిసి నరేష్ పాల్గొన్నారు.



పార్టీలోకి స్వాగతిస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

టీడీపీలోకి ప్రభాకర్ నాయుడు

ప్రజాశక్తి-కావలి.

కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ముఖ్య అనుచరుడు, కావలి పట్టణ 31వ వార్డ్ వైసిపి ఇన్‌ఛార్జ్ తలపనేని ప్రభాకర్ నాయుడు శనివారం వైసీపీకి గుడ్‌బై చెప్పారు. కావలి పట్టణం వైకుంఠపురంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రభాకర్ నాయుడు కు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి, తెలుగుదేశం పార్టీలోక ిసాదరంగా ఆహ్వానించారు.

స్వచ్ఛ ఆంధ్ర..'స్వచ్ఛ దివస్'

ప్రజాశక్తి-ఉలవపాడు

స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర" "స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పుస్తకాల అలమారలు, ఫర్నిచర్, పరిసరాల చుట్టూ పిచ్చి మొక్కలను శుభ్రం చేయుట మరుగుదొడ్లను పరిశుభ్రం చేయుట జరిగిందని గ్రంథ పాలకుడు డి. కోటేశ్వరావు తెలిపారు.

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర నెల్లూరు జిల్లా నోడల్ అధికారి, డిఎల్‌పిఓ డాక్టర్ పి. రమణయ్య తెలిపారు. పడుగుపాడు పంచాయతీ పరిధిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శితో పాటు వీధుల్లో ఉన్న చెత్తను చిమ్మే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనిని దష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఇనమడుగు సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపట్టి ఆ ప్రాంతంలో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌటూరు లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి వేగూరు హజరత్‌బాబు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసీడీఎస్, పొదుపు సంఘాల అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి విడవలూరు: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని ఎస్ఐ నరేష్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో గ్రామ ప్రజలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పోలీస్ స్టేషన్ లోని పరిసరాల పరిశుభ్రత పై పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారాన్ని రాష్ట ప్రభత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. గ్రామస్తులు బహిరంగ బహిర్భూమికి వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. స్వచ్ఛత ఒక్కరోజుకు పరిమితం కాదని, ఇది మన జీవితంలో భాగం కావాలన్నారు. ఎస్‌పి ఆదేశానుసారం మండలంలో లా అండ్ ఆర్డర్ ప్రకారం సాగుతున్నారని గుర్తు చేశారు. ప్రతి నెలా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛత సాధించడం పెద్ద విషయం కాదన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం



మెకానికల్ ఇంజినీరింగ్‌కు మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-కోవూరు

మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఐటీ రంగాన్ని ఎంచుకోకుండా మెకానికల్ ఇంజనీరింగ్లో ఇతర కోర్సు రంగాల పట్ల దృష్టి సారించాలని హైదరాబాద్‌కు చెందిన ప్యారీ కన్సల్టెనీ సర్వీసెస్ అధినేత గీతాంజలి కళాశాల పూర్వ విద్యార్థి మహమ్మద్ వల్లీవుల్లా తెలిపారు. గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ద్వితీయ, తృతీయ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులకు మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ట్రేడింగ్ వెల్ఫేర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్ రంగం క్రమంగా పుంజుకుంటుందని, విద్యార్థులకు చక్కని ఉపాధి అవకాశాలు సమీప భవిష్యత్తులో లభిస్తాయన్నారు. విద్యార్థులు వ్యవస్థాపక రంగంపై కూడా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. పద్మ, శ్రావ్య, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వై. మురళీకృష్ణ వ్యవహరించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

టెన్నికాయిట్‌లో విట్స్ విద్యార్థినికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి-కావలి:

స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సి.ఎస్.సి. గ్రూప్ మొదటి సంవత్సరంచదువుతున్న మానస అనే విద్యార్థిని నెల్లూరు జిల్లా స్థాయిలో టెన్నికాయిట్ క్రీడలో మొదటి స్థానం సాధించి, ఈ నెల 11,12 తేదీలలో శ్రీకాకుళం జిల్లా, పలాస టౌన్ లో జరిగిన రాష్ట్రస్తాయి టెన్నికాయిట్ పోటీలలో మంచి ప్రతిభ కనబరచి,ద్వితీయ స్థానం సాధించింది.ఈ సందర్భంగా విట్స్ కళాశాలలో విద్యార్థినికి జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ డా " యన్. శేషయ్య, వైస్ ప్రిన్సిపల్ డా " వి. వి. సునీల్, వ రా ట్లా డ ు ఎ త ా రా , అ డ్మి ని స్ట్రే టి వ్ ఆఫీసర్.కె.రామకష్ణ,వ్యాయామఉపాధ్యాయులు మరియు సిబ్బందిఘనంగాఅభినందించారు. ఈ విద్యార్థినిని కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ దొడ్ల ప్రత్యుషరెడ్డి,అకాడమిక్ ఇంచార్జి డా " లిఖిత్ రెడ్డి అభినందించారు.అలాగే ఈ నెల 30 వ తేది నుండి ఫిబ్రవరీ 4 వ తేదీవరకు చెన్నై వేలు అమ్మాల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే జాతీయ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటుందని ప్రిన్సిపల్ తెలిపారు.



అభిరాం ఆస్పత్రిలో స్కానింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం..

- అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదర్‌వలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు నేరమని, చేసిన వారికి ప్రోత్సహించిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు రూ.10వేలు జరిమానా విధిస్తామని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదర్ ఖాదర్ వలీ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో పిసిపిఎన్‌డిటి యాక్ట్‌కు సంబంధించి సబ్ డివిజన్ లెవెల్ అడ్వకేసి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాదరవలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ గర్భస్థ శిశువుల లింగం నిర్ధారించే పరీక్షలను నిషేధించడానికి 1994లో పిసిపిఎన్‌డిటి చట్టం చేశారని, ఈ చట్టం లక్ష్యాలు గురించి వివరించారు. గర్భం దాల్చడానికి ముందు లేదా తర్వాత లింగం నిర్ధారణకు ఉపయోగించే పద్ధతులను నిషేధించారని తెలిపారు. గర్భస్థ శిశువు లింగం నిర్ధారణకు ఉపయోగించే పరీక్షలను దుర్వినియోగం చేసి లింగ ఆధారంగా గర్భం విరేచి పరిస్థితులను నివారించడం, పుట్టబోయే బిడ్డ ఆడ లేదా మగ అని చెప్పవద్దని చట్టరీత్యా నేరమని మగ ఆడ మధ్య అంతరం ఏర్పడుతుందని తెలియజేశారు. గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి చేయించుకున్న వారికి ప్రోత్సహించిన వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్యశాలలో స్కానింగ్ గదిని ఐసిటిసి, టిబి యూనిట్, ల్యాబ్‌ను రిజిస్టర్స్ రికార్డ్స్ పరిశీలించారు. అనంతరం పట్టణంలో అభిరామ్, శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల, డాక్టర్ బిఎస్ఆర్ హాస్పిటల్, డాక్టర్ కేకేఆర్ హాస్పిటల్ వైద్యశాలలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. లింగ నిర్ధారణపై వారికి అవగాహన కల్పించారు. సమావేశంలో ఆస్పత్రి సూపరిండెంట్ శేషారత్నం, ఆర్ఎంఒ ఉషా సుందరి, డాక్టర్ అస్మా, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు జిహారిక

కుష్టువ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని కోరుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో శనివారం కుష్టి వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.జిహారిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పి.ఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారిణి జిహారిక మాట్లాడుతూ బోగోలు మండలంలో కుష్టు వ్యాధిపై సర్వే కార్యక్రమాన్ని జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధిగ్రస్తులకు గుర్తించి వారికి కావాల్సిన మందులను సలహాలను సూచనలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒఆర్ సులోచన, పిహెచ్ఎన్ మరియా, హెచ్.వి విక్టోరియా రాణి, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవులు కదిలారు..!

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) రాష్ట్ర 27వ మహాసభలకు కష్టజీవులు... కర్షకులు... కార్మికులు సాధారణ ప్రజలు అందరూ కదిలి ముందుదకు సాగుతున్నారు...ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్) నగర్‌లో నిర్వహించనున్న మహాసభలు విజయవంతం చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. సిపిఎం నాయకులు, కార్యకర్తల కృషిని ప్రజలు అన్ని రకాల ప్రోత్సహిస్తున్నారు. జిల్లా వ్యాపితంగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ప్రతి ఇంటికెళ్లి ప్రచారం చేస్తున్నారు. ప్రజలు ఎదురొచ్చి తమ వంతు సాయం చేయడం పట్ల ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారు. మహాసభల విశిష్టతలను ప్రజలకు వివరిస్తున్నారు. 3వ తేదీ ప్రదర్శన, బహిరంగ జయప్రదం చేయాలని పల్లెల్లో, పట్టణాల్లో ప్రజలను కోరుతున్నారు..



నరుకూరులో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సదస్సు సందర్భంగా ప్రదర్శన




నగరంలోని బాలాజీ నగర్‌లో మహాసభల సందర్భంగా ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

- ప్రజల నుంచి విశేష స్పందన

- రాష్ట్ర మహాసభలకు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సిపిఎం రాష్ట్ర మహాసభలలు విజయవంతానికి ఆపార్టీ నాయకులు ఉత్సాహంగా కదులుతున్నారు. ఇప్పటికే అనేక సమస్యలపై సమావేశాలు నిర్వహించారు. సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాసభల అవశ్యకతను వివరిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈనెల 21న స్థానిక జెఎస్ ట్రస్టు భవన్‌లో రవాణా రంగంలో వస్తున్న మార్పులు, కార్మికులపై వాటి ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్బర్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆటో, ఇతర రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. పార్టీ మహాసభలను ప్రచారం చేస్తూనే, రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఈనెల 10 వతేదీ వ్యవసాయ కార్మికుల సమస్యలపై టిపి గూడూరు మండలం, నరుకూరు సెంటర్‌లో సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యాపితంగా వ్యవసాయ కార్మికులు, నాయకులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కార్మికవర్గ కర్తవ్యాలపై డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. సిఐటియు కేంద్ర కమిటీ సభ్యులు నరేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికులు పెద్ద ఎత్తున ఈ సదస్సుకు వచ్చారు. అన్నిరంగాలపై సదస్సు నిర్వహిస్తున్నారు. పార్టీ మహాసభల ప్రాధాన్యతను వివరిస్తున్నారు.



జనార్ధన్‌రెడ్డి కాలనీ ప్రాంతంలో గోడరాతలు దృశ్యం



సదస్సుల్లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

ప్రజల నుంచి విశేష స్పందన..!

1978లో దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో సిపిఎం సభలకు నెల్లూరు నగరంలో నిర్వహించారు. సుమారు 47 సంవత్సరాల తరువాత నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతోన్న మహాసభలకు ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. నెల్లూరునగరంతోపాటు, జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లిన సిపిఎం నాయకులకు స్వచ్ఛందంగా సహకారం అందిస్తున్నారు. పది రూపాయల నుంచి ఎంత అవకాశం ఉంటే అంత నాయకులకు అందిస్తున్నారు. పేద ప్రజల కోసం పనిచేసిన ఆపార్టీ నాయకులకు మహాసభల సందర్భంగా ప్రజలు చూపుతోన్న ఆదరణతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అన్ని కేంద్రాల్లో మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. నగరంలోని జనార్ధన్‌రెడ్డికాలనీ తదితర ప్రాంతాల్లో గోడ రాతలు రాస్తున్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు వివిధ కళారూపాలను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే సాంస్కృతిక ఉత్సవాల్లో రాష్ట్ర స్థాయి కళారూపాలతోపాటు, జిల్లా కళాకారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిభించనున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలపై దశల వారీ పోరాటాలు సాగుతున్నాయి. సంక్రాంతి సందర్భంగా బోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగులబెట్టారు.. రానున్న రోజుల్లో మహాసభలకు సంబందించి మరింత విస్తృత ప్రచారం చేయడానికి ఆపార్టీ నాయకులు ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారు..

రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు...!

సిపిఎం రాష్ట్ర మహాసభల ముగింపు సందర్భంగా నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభలు నిర్వహించనున్నారు. 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తారు. ఇందులో రెడ్‌షర్ట్ వలంటీర్లు కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఎర్రచొక్కా, నెత్తిన టోపి, ఖాకీ ఫ్యాంట్, మహిళలు ఎర్రచీరలతో కవాతు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నెల్లూరు నగర, రూరల్ కమిటీలతోపాటు, జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి సుమారు రెండువేల మందితో ఈ ప్రదర్శన జరగనుంది. అందుకోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కమ్యూనిస్టుల విశిష్టత, క్రమశిక్షణకు మారుపేరులా ఈ కవాతు జరగనుంది. నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా కవాతుకు సమాయత్తమవుతున్నారు. నెల్లూరుచరిత్రలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడానికి పార్టీ నాయకులు పనిచేస్తున్నారు.

మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



ఎఎస్‌పేటలో ప్రచారంలో భాగంగా విరాళాలు సేకరిస్తున్న నాయకులు

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కార్యదర్శి మొగల్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో కౌలు రైతుసంఘం నాయకులు గంటా లక్ష్మీపతి వారి సారథ్యంలో మండల హెడ్ క్వార్టర్‌లోని ప్రతి గడప తిరుగుతూ విరాళాలను సేకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నవని, అంతకుమునుపు 1978లో నెల్లూరులో జక్కా వెంకయ్య, పుచ్చలపల్లి సుందరయ్య ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. మళ్లీ సుమారు 47యేళ్ల తరువాత సిపిఎం రాష్ట్ర మహాసభలు ఇప్పుడు నెల్లూరులో జరుగుతున్నందుకు ఎంతో గర్విస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై భారం వేశారని విద్యుత్ ఛార్జీలు పెంచారని, నిరుద్యోగులను సైతం పట్టించుకోలేదని, విసిగి వేశారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులకు అధికారాన్ని ఇచ్చారన్నారు. గెలిచిన ఈ ఎన్‌డిఎ ప్రభుత్వం ఈ ఆరు మాసాలలో ఇచ్చిన పలు రకాల హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ఏమాత్రం నెరవేర్చలేదన్నారు. జిల్లాలోని యావన్మంది ప్రజలు, నిరుద్యోగులు, రైతు సోదరులు, ఈ రాష్ట్ర మహాసభ సందర్భంగా జరిగే ర్యాలీలో అశేషంగా పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో జరిగే సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని ఎఎస్‌పేట మండల ప్రజలను కోరారు. ఆత్మకూరు, ఎఎస్‌పేట ఏరియా కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు దిలియాజ్, సలాం, రంతుల్లా, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో నెల్లూరులో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆత్మకూరు సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. 19వ తేదీ ఆదివారం కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో జరిగే సదస్సులో పెట్టుబడి - ప్రజాస్వామ్యం అంశంపై వక్త కామ్రేడ్ వి. రాంభూపాల్ (సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నేతాజీ క్లబ్ (పాత మున్సిపల్ కార్యాలయం) ఆత్మకూరు టౌన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామన్నారు. సదస్సుకు ఆత్మకూరు పట్టణ ప్రజలు, ఉద్యోగ- ఉపాధ్యాయులు, కార్మికులు వివిధ రంగాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలియజేశారు.



స్టేషన్‌లో క్లీనింగ్ చేస్తున్న పోలీసులు

పచ్చదనం-పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి జలదంకి

జలదంకి పోలీస్ స్టేషన్ ఆవరణంలో పచ్చదనం - పరిశుభ్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ లతీఫున్నీసా తెలియజేశారు. స్వయంగా చీపురు చేత పట్టి, ఆవరణాన్ని పరిశుభ్రం చేశారు. పచ్చదనం కోసం మొక్కలకు పాదులు చేసి నీటిని పోశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా నెలలో మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ జ్యోతిరాణి

లెప్రసీ వ్యాధి గుర్తింపునకు సర్వే

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చిరమణ గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బి.జ్యోతిరాణి ఆధ్వర్యంలో లెప్రసీ వ్యాధి రోగులను గుర్తించడానికి గానూ సర్వేపై శిక్ష కార్యక్రమం నిర్వహించారు. 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని ఆశ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఆశా వాలంటీర్లు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సిపిఎం మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఉదయగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో వారు సిపిఎం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ మహాసభలో నియోజకవర్గ సమస్యలపై శాశ్వత పరిష్కారాలపై చర్చ జరుగుతుందన్నారు. ముఖ్యంగా త్వరితగతిన వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్తి వెలిగొండలో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్, సీతారాంసాగర్ నిర్మాణ పనులు చేపట్టుట నందవరం - ఉదయగిరి డబుల్ రోడ్, బండగానిపల్లి ఉదయగిరి వరకు ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి తదితర సమస్యలపై చర్చలు జరుగుతాయన్నారు. కావున ప్రజలు ప్రజాసంఘా నాయకులు ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఈర్ల తిరుపతయ్య, బాలకృష్ణ, మస్తాన్ రెడ్డి, నాయబ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలంటూ సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరు నగరంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలంటూ మండల పార్టీ నాయకులకు, అభిమానులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు చల్ల కొలుసు మల్లికార్జున, పుత్తేటి మల్లికార్జున, మినగల్లు కార్యదర్శి అంకయ్య, జానీ బాయ్, పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



బుచ్చిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



బాలకృష్ణయ్య సంతాప సభ

ప్రజాశక్తి-అల్లూరు

మండల పురిణి గ్రామం పరిధిలోని సుబ్బనాయుడు తోపులో వ్యవసాయ సంఘం నాయకుడు దినారి బాలకృష్ణయ్య సంతాప సభను శనివారం సిపిఎం జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతగని రమణయ్య మాట్లాడుతూ దినారి బాల కృష్ణయ్య ఆయన 1956 సంవత్సరంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ 14 సంవత్సరాల వయసులోనే ఆకర్షితులై ఆ తర్వాత సిపిఎంలో సభ్యుడిగా కొనసాగుతూ తుదిశ్వాస విడిచే వరకు పీడిత, తాడిత ప్రజలకు అండగా ఎర్రజెండా అని నమ్మి నడిచిన దినారి బాలకృష్ణయ్య ఆయన తెలిపారు. కార్యక్రమంలో చింతల వెంకయ్య, దినారి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు తాళ్లూరు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండల అధికారులు ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు అనిల్‌కుమార్ యాదవ్, ఎంపిడిఒ నాగేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కార్యాలయాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్‌లో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్యాలయాల సిబ్బంది, పాల్గొన్నారు.



ఎఎస్‌పేటలో...

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎఎస్‌పేటలోని ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె బస్టాండ్ సెంటర్లోని కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, తదనంతరం మానవహారంగా ఏర్పడి మండల అధికారులు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీలో మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, వివిధ కార్యాలయల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, వెలుగు సిసిలు, సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమన గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య కేంద్రంలోని పరికర ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదరాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బి.జ్యోతి రాణి, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎంలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు ఆఫీస్ ప్రాంగణం మొత్తం శుభ్రపరచారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఆర్ఐ మస్తాన్‌వలీ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం అన్ని గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతినెలా మూడో శనివారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పారిశుధ్య కార్యక్రమాల గురించి, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం గురించి, గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా అభివృద్ధి చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ఎంపిడిఒ, ఎంపిపి, ఎపిఎం, ఇఒపిఆర్‌డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని టెంకాయాతోపు ప్రధాన కూడలి వద్ద ఆత్మకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ నిర్వహించారు. ప్రధాన కూడలిలో చెత్త అధికంగా వేసే ప్రాంతాలలో చెత్తను తొలగించి అక్కడ తులసి కోటను ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సర్దార్, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల.చంద్రారెడ్డి, టిడిపి నాయకులు పిడికెడు వెంకటేశ్వర్లు, బుజ్జిరెడ్డి, ఎన్‌జిఒ వాగాల.శ్రీహరి ఉన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచనలతో మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బట్టేపాడు గ్రామంలో ప్రజాప్రతినిధులు, సిబ్బందితో కలసి ఆయన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై అవగాహన కకల్పిస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. స్వచ్ఛతకు గురించిన ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎపిఎం, ఇఒపిఆర్‌డిలు బట్టేపాడు, కరటంపాడు, ఆరవీడు తదితర పంచా యతీల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ శనివారం పలు కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల విద్య వనరుల కేంద్రం సంఘమిత్ర పట్టణ పంచాయతీ కార్యాలయంలో అధికారులు సిబ్బంది కలిసి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పలు కార్యాలయ సిబ్బంది మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, రంగనాయకులు, సంఘమిత్ర సిసిలు రత్నకుమారి, అనిల్, శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి ప్రసన్న, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమంతో పాటు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌కు అంతే ప్రాధాన్యత ఇస్తున్నాడని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని డేవిడ్‌పేట పంచాయతీ పాగవారిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ కుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచు కిషోర్, తన్నీరు మధు, గుడి హరికుమార్ రెడ్డి, విజయ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : మండల కేంద్రమైన వింజమూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వింజమూరు పంచాయతీ కార్యాలయం నుండి బంగ్లా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛత గురించి నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని ఆయా మండల పరిధిలోని అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాల పైన ప్రజలందరికీ అవగాహన కలిగించాలని ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి, టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘు, సర్పంచి ఎన్.సుజనా, ఇఒ సురేష్, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీలు, విఒఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌పై అవగాహన ర్యాలీలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలీ వరకు ఎంపిడిఒ వేణు గోపాలరావు, పలువురు టిడిపి నాయకులు, విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి మానవ హారం నిర్వహించి అవగాహన కల్పించారు. జెడ్‌పిటిసి రావేల నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు చంద్రవెంకయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, పోద మాధవ, జనసేన మండల అధ్యక్షులు రసూల్ లాభాన్, ఆవుల అరుణ పాల్గొన్నారు.

20నుంచి పశు ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో 20వ తేదీ నుంచి 31 వరకు జరిగే పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి రాఘవేంద్ర శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 20న తిమ్మారెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, 21న గణేశ్వర పురం, జి.కొండారెడ్డిపల్లి, 22న తూర్పు రొంపిదొడ్ల, విరువూరు, 23న వేంపాడు, నార్త్ కొండాయపాలెం, 24న కాంచెరువు, కష్ణంరాజు పల్లి, 27న తూర్పు బోయమడుగుల, గొల్లపల్లి 28న రామాపురం, పెద్దిరెడ్డిపల్లి, 29న వరికుంటపాడు, పామూరు పల్లి, 30న ఇస్కపల్లి, 31న జడదేవి, తూర్పు పాలెం గ్రామాలలో పైన తెలిపిన తేదీలలో జరుగుతాయన్నారు.



ఎంఎల్‌ఎతో టిడిపి నాయకులు

టిడిపి శాశ్వత సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-దుత్తలూరు

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా శనివారం మండల మాజీ కన్వీనర్ ఉండేల గురువారెడ్డి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వంపై నాయకులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గురువారెడ్డితో పాటు మాజీ మండల అధ్యక్షులు శ్రీకూర్తి రవీంద్రబాబు, సింగవరపు వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డి చిన్న వెంగలరెడ్డి, నర్రవాడ మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్య నాయుడును ఎంఎల్‌ఎ ప్రత్యేకంగా అభినందించారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డి

బోగోలుకు పూర్వ వైభవం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలుకు పూర్వ వైభవం తీసుకొస్తానని, అందరి చూపు బిట్రగుంట వైపు ఉండేలా చేస్తానని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు పంచాయతీ కుమ్మరి వీధిలో యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంఎల్‌ఎకు యువత ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, వంటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బోగోలు, విశ్వనాథరావుపేట అనుసంధానం అయ్యేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని తెలిపారు. కుమ్మరి గేట్‌ను అండర్ పాస్‌గా ప్రారంభించనున్నామన్నారు. కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వర రావు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎల్.సుధీర్, బోగిరి ప్రభాకర్, నాగరాజు, సంజయ్, సుభాని, ఆవుల సురేష్, మాకా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాలు



రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తెలుగు జాతిఖ్యాతిని దశాదిశల వ్యాప్తి చేసిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ కలిసి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా రోగులకు బ్రెడ్, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు, టిడిపి తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి నాయకులు గుండాల బుజ్జిరెడ్డి, ఆత్మ కూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు మాదాల మస్తాన్ నాయుడు, దాసరి మధు, షబ్బీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఎన్‌టిఆర్ తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాలలో నిలిచిన ఒక మహానటుడు రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని దేపూరు గ్రామంలో టిడిపి రూరల్ నాయకుల ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగు చిత్రసీమలో చరిత్ర సృష్టించిన గొప్ప నటుడే కాకుండా విశేషమైన పాత్ర పోషించారని, ప్రజలకు అందని సేవలను ఆయన చరిత్రను సమాజ సేవ కోసం ఆయన చేసిన కషిని ఎవరు మరువలేరని కొనియాడారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, వల్లూరు రమణారెడ్డి, పెమ్మసాని ప్రభాకర్ నాయుడు, ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మర్రిపాడులో టిడిపి మండలాధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, సీనియర్ నాయకులు శాఖమూరి నారాయణ, రామానాయుడు పల్లిలో వెంకటరత్నం, శ్రీనివాసులు తిక్కవరంలో సుబ్బారావు మాడుపూరు చంద్రబాబు, గంగినేని శ్రీనివాసులు, పలు గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తిక్కవరంలో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరంలో ఆత్మకూరు సిఐ గంగాధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ పాల్గొన్నారు. భవిష్యత్తులో 100 యూనిట్లు రక్తదానం చేసేందుకు ముందుకు వస్తారని ఆయన ఆశించారు. నిర్వాహకులకు రక్తదానం చేసిన వారికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాలిబోయిన లక్ష్మీ నరసయ్య, ఎస్‌సిసెల్ నాయకులు పాలెం పోలయ్య, పడచల శ్రీనివాసులు యాదవ్, కర్రావుల శ్రీనివాసులు, గంగినేని శ్రీనివాసులు నాయుడు, రాటకొండ లక్ష్మయ్య, తిక్కవరం టిడిపి నాయకులు పాల్గొన్నారు. బూదవాడలో.. ఉప సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, పుల్లా రెడ్డి, వెంకట సుబ్బయ్య, రామ్మోహన్ రెడ్డి, సిద్ధయ్య, రమణయ్య, హజరత్ రెడ్డి, వెంకటేష్, సురేష్ కుమార్ యాదవ్ తదిరుతరులు నిర్వహించారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలు మండల కన్వీనర్ పెలపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దుత్తలూరు సెంటర్లో నందిపాడు సెంటర్లో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఎలు కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రపంచానికి తెలుగు ఖ్యాతిని చాటిన వ్యక్తి నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండలంలోని డేవిస్‌పేట ఎస్‌టి కాలనీలో టిడిపి నాయకులు తన్నీరు మధు ఆధ్వర్యంలో ఎంపి చేతుల మీదుగా గిరిజనులకు దోమల తెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, పున్నేబోయిన చెంచుకిషోర్, తన్నీరు మధు, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గుడి హరికుమార్ రెడ్డి, దాసరి విజయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని సాయిపేట పంచాయతీ ఇస్కపాలెం టిడిపి నాయకులు దామశివ బాబు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూల మాలలు వేసే నివాళులర్పించారు.

అలాగే సాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహానికి గ్రామ టిడిపి నాయకులు కుంకుమ మోహన్ రావు ఆధ్వర్యంలో పూలమాల నుంచి కొండాపురంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని నాలుగు కూడలి వద్ద మానవహారం నిర్వహించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని ఆయనను ప్రజలు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు టిడిపి నాయకులు అన్నారు. వరికుంటపాడు, కృష్ణంరాజు పల్లి, ధర్మవరం, జడదేవి గ్రామాలలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో జెడ్‌పిటిసి రావేల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ కెనరా వెంకయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వైస్ఎంపిపి దేవనబోయిన మధు, టిడిపి నాయకులు పొద మాధవ, క్యారం సుధాకర్ రెడ్డి, లాబాన్, కొండలరావు యాదవ్, జనసేన మండల అధ్యక్షులు రసూల్, మందిరెడ్డి వెంకటరెడ్డి, పీరయ్య, ఆవుల అరుణ, తదితరులున్నారు.

ప్రజాశక్తి-జలదంకి : ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనలతో మండలంలో టిడిపి వ్యవస్థా పకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జలదంకి లోని బస్టాండ్ సెంటర్లో 17 పంచాయతీల నాయకులు పాల్గొని ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో జలదంకి పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండ రెడ్డి (చిన్నారెడ్డి) రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, ఒంటేరు జయచంద్రారెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, మాజీ మండల కన్వీనర్ దగుమాటి మాల్యాద్రి రెడ్డి, జాజుల శివరామయ్య, కంచర్ల వినోద్ నాయుడు, పచ్చ పెంచల నాయుడు, వేల్పుల వేణు గోపాల్, యోగూరు రఘు, ఉప్పుటూరి సుధీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బడుగు బలహీన వర్గాల పేదల కోసం సేవ చేసేందుకే సినిమా రంగాన్ని వదిలి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఎన్‌టి రామారావు అని బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. 29వ ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా బోగోలు మండలం టిడిపి కార్యాలయంలో శనివారం మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాంట్రా రఘురాం నాయుడు, రామ్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నాగరాజు, సుధాకర్ యాదవ్, ఏ స్కేలు, సురేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం పడమటి కంభంపాడు పంచాయతీలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు వద్దిబోయిన లక్ష్మిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. 50మందికి పేద కళా కారులకు డప్పులు బహూకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత, సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలువ చైర్మన్ మెట్టుకూరు కృష్ణారెడ్డి, జిల్లా పార్లమెంట్ యుత అధ్యక్షులు గూడూరు శ్రీకాంత్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు చల్లా నర్సారెడ్డి, యోగు పెంచలయ్య, పెద్దసూరారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో టిడిపి నాయకులు స్థానిక బస్టాండ్ సెంటర్లో 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ్యహించారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు రొట్టె, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులు, అల్లూరు టౌన్ ప్రధాన కార్యదర్శి అరకల రమణయ్య, అల్లూరు నగర పార్టీ అద్యక్షులు రామిశెట్టి కృష్ణచైతన్య, మేడా కృష్ణారెడ్డి, ఓటు శ్రీకాంత్, ఆట తిరుమల, నీలపరెడ్డి హరీష్, చెంతాటి రాజశేఖర్, కట్టా నవీన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనలతో వింజ మూరు మండలంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండల నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. వింజమూరు పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్లో, మండల నాయకత్వంలో పట్టణ నాయకులు చాకలకొండలో స్థానిక నాయకులు, గుండుమడగలలో స్థానిక నాయకులు, శంకవరంలో స్థానిక నాయకులు ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, చల్లా శ్రీనివాసులు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, గురజాల వాసు నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు నటుడుగా అద్భుతమైన పాత్ర పోషించి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచాన్ని చాటారని తెలిపారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుడిపాడు నీటి సంఘం అధ్యక్షులు దేవరాల హజరత్తయ్యా, సిబివరం నీటి సంఘం అధ్యక్షులు దామెర హజరత్తయ్యా, కుప్పులపాడు నీటి సంఘం అధ్యక్షులు సురేష్, ఎఎస్‌పేట టిడిపి నాయకులు డాక్టర్ ఖాజామీయా, గుంపర్లపాడు నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, చిరమణ మాజీ సర్పంచ్ శ్రీహరి నాయుడు, కావలి ఎడవల్లి మాజీ టిడిపి యువత అధ్యక్షులు ఏలూరి మాల్యాద్రి నాయుడు, పందిపాడు మాజీ నీటిసంఘం అధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి, కలాం, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పీడిత వర్గాలైన ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీలకు రాజకీయ రుచి వాసన చూపిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్నయాదవ్ ఏర్పాటుచేసిన ఎన్‌టి రామారావు 29వ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఎన్‌టి రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు రియాజ్ మాజీ సొసైటీ అదేక్షులు వెంకటస్వామి, బొజ్జ నరసింహులు, రాజా ఓబుల్ రెడ్డి, యువ నాయకులు సంధాని, శివ, కృష్ణ, జల్సా యాదవ్, హరీష్ యాదవ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి నేతలపై దాడులు దారుణం : రామిరెడ్డి

ప్రజాశక్తి-బిట్రగుంట

వైసిపి నేతలపై దాడులు జరుగుతున్నాయని కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో టిడిపి నేతల కక్ష సాధింపు చర్యలు రోజురోజుకు ఎక్కువైయిపోతున్నాయని, అధికారం ఉందన్న అహంకారంతో స్థానిక ఎంఎల్ఎ కనుసన్నల్లోనే టిడిపి గుండాలు బరి తెగించి దాడులు చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డికి వివరించామన్నారు. బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీ కొల్లదిన్నె గ్రామంలో టిడిపి నాయకుల దాడిలో గాయపడి కావలి ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వైసిపి నాయకులు పల్లెబోయిన శ్రీనివాసులు రెడ్డిని వారి అనుచరులపై అతికిరాతకంగా టిడిపి వారు దాడి చేశారని తెలిపారు. అధికారం ఉంది కదా అని స్థానిక ఎంఎల్ఎ అండతో వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు.



మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం పరామర్శించేందుకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వస్తున్నారని తెలిపారు.



స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు పోలీసులు శనివారం స్టేషన్ దుమ్ము దులిపారు. ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎస్‌ఐ వీరేంద్ర బాబు ఆధ్వర్యంలో పోలీసులు స్టే షన్, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పోలీసు స్టే షన్ చుట్టు పక్కల పొలాలు ఉండడంతో విష సర్పాలు, పురుగులు స్టేషన్ ఆవరణలోని గుబురు ప్రాంతాల్లోకి చేరుతున్నాయి. దాంతో ఆవరణలోని చెత్తచెదారాన్ని ఒ కచోటకు చేర్చి దగ్ధం చేశారు. పోలీస్ స్టేషన్లో దుమ్ము, దూళి, బూజు దులిపారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఎస్‌ఐ వీరేంద్ర బాబు స్వయంగా చీపురు పట్టు కొని శుభ్రం చేయడాన్ని ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ స్టేషన్లో ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చరాదని సిబ్బందికి సూచించారు. డిస్పోజ బుల్ గ్లాసులు, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని, మి గిలి పోయిన పదార్ధాలను ప్రత్యేక చెత్త బుట్టల్లో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-సంగం

సంగం లో ఎంపీడీఓ షాలెట్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీఓ కార్యాలయం నుంచి సిబ్బంది, టీడీపి నాయకులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు.అనంతరం రహదారి పై మానవహారం గా నిలబడి..ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామ పంచా యతీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెలా ఒక కార్యక్రమంతో పాటు 12 నెలల పాటు వివిధ కార్యక్రమాలు ఈ ప్రోగ్రాం కింద చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సర్వ సభ్య సమావేశం

ప్రజాశక్తి-కలిగిరి

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ప్రత్యూష మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మెట్టుకూరు శిరీష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులను కోరారు. 2026 నాటికి మండలంలో 100% సిసి రోడ్లు వేసేందుకు కృషి చేస్తామని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలపడం జరిగిందని తెలిపారు. అనంతరం మండలంలోని అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పథకాల గురించి వివరించారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి మాల్యాద్రి రెడ్డి, వైస్ ఎంపీపీ రాజ్యలక్ష్మి, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడ్కో బాధితులకు న్యాయం చేయరూ..

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో దాదాపు 300 మందికి పైగాటిడ్కో సొంత ఇళ్ల కోసం గతంలో కావలి మున్సిపాలిటీకి ఒక్కొక్కరు రూ.25వేలు, రూ.15వేలు, రూ.10వేలు చొప్పున అడ్వాన్స్ లు దాదాపు రు. 5 లక్షలకు పైగా కట్టారు. ప్రభుత్వంలో ఉండే అధికార పార్టీల ఏకపక్ష ధోరణిలో వారిని లబ్ధిదారులుగా గుర్తించక పోవడం తో డబ్బు కట్టినా,వారికీ టిడ్కో ఇల్లు మంజూరు చేయలేదు..2017లో అధికారంలోని టీడీపీ ప్రభుత్వం డబ్బు కట్టిన వారంతా లబ్ధిదారులే.తరువాత 2019లో అధికారంలో కొచ్చిన వైసీపీ ప్రభుత్వం అసలు టిడ్కో పథకాన్నే మూలన పెట్టింది. దీంతో మున్సిపాలిటీకి ఇళ్లకోసం డబ్బు కట్టిన లబ్ధిదారులు గత 8 ఏళ్లుగా తమకు టిడ్కో ఇల్లు మంజూరుచేయాలని, లేదా తాము ప్రభుత్వానికి కట్టిన డబ్బునైనా తిరిగి ఇచ్చేయాలని మున్సిపాలిటీ చుట్టూ తెగ తిరుగుతున్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారుల అడ్వాన్స్ లను ఇతర పథకాలకు



బాధితుడు విజయకుమార్‌రెడ్డి

వాడుకోవడంతో మున్సిపాలిటీల్లో డబ్బులు లేవని అధికారులు చెబుతున్నారు. తాము డబ్బు కట్టింది ప్రభుత్వానికే కదా!తమకు జవాబుదారిగా ఉండాల్సిన ప్రభుత్వాలు, అధికారులు తమ గోడు పట్టించు కోవడం లేదని,తాము కట్టిన డబ్బును వడ్డీతో సహా తమకు చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పన్నులు వసూలు చేసే మున్సిపాలిటీ తమకు సమాధానం చెప్పడం లేదేందుకని? పన్ను కట్టాల్సి ఉంటే జప్తులు చేసే మునిసిపల్ అధికారులు తాము మున్సిపాలిటీ పేరుతో చెల్లించిన పైకాన్ని తమకు చెల్లించాల్సి ఉండగా, తమను డబ్బులు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని, మాలె. విజయ్ కుమార్ రెడ్డి అనే లబ్ధిదారుడు వాపోయాడు.తాను 2017లో టిడ్కో ఇంటికోసం రు. 25,000/-లు తన భార్య లక్ష్మి పేరుతో కట్టానని, తాము కట్టిన డి. డి. జెరాక్స్ కాపీని చూపించాడు. తనలాగా డబ్బుకట్టిన వాళ్ళు దాదాపు 300 మంది తనలాగా మునిసిపల్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, అయినా వారు పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం స్పందించి, టిడ్కో బాధితులకు తగు న్యాయం చేసి, ఆదుకోవాలన్నారు. 8సంవత్సరాల క్రితం డబ్బు కట్టిన తమకు వడ్డీతో సహాచెల్లించాలని డిమాండ్ చేశారు. పన్ను కట్టడం ఒక నెల ఆలస్య మైతే వడ్డీతో సహాకట్టించు కునే మున్సిపాలిటీ అధికారులు, తాము 8 సంవత్సరాల క్రితం కట్టిన డబ్బుకు కూడా వడ్డీతో చెల్లించాలని బాధితుడు కోరారు.

రూ.2.5 లక్షల వ్యయంతో గృహ నిర్మాణాలు

ప్రజాశక్తి-కోవూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హత కలిగిన వారందరికీ ఇళ్లు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులు పేర్కొ న్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లతో గృహ నిర్మాణాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ, హౌసింగ్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా మండలంలో ఈ



మాట్లాడుతున్న అధికారులు

పథకం కింద అర్హత కలిగిన వారిని గుర్తించి వారికి సంబంధించిన స్థలం పొజిషన్ సర్టిఫికెట్, ఇన్‌కం సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్లను ఆన్లైన్లో నమోదు చేసేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ కాలనీల్లో స్థలం మంజూరై ఇప్పటివరకు నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి వారి వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసేలా చూడాల న్నారు. అర్హత కలిగిన వారికి ఇళ్లు ఇవ్వాల న్నదే ఈ పథకం ప్రధాన ఆశయ మన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ల వారీగా ఇంజినీరింగ్ అసిస్టెంట్ల పనితీరుపై సమీక్షిం చారు. ఈ సమీక్షలో తహశీల్దార్ నిర్మలానం దబాబా, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, ఏఈ మాధవయ్య, డిప్యూటీ తహశీల్దార్ నానర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు

వృద్ధాశ్రమంలో గడుపుతున్న వృద్ధులను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆదరించాలని పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న పార్వతి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ శనివారం కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఎంతో మానసిక సంతృప్తి ఉందన్నారు. అనంతరం 101 మంది వద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ వై. విజయ, పార్టీ నేతలు అశోక్ కుమార్, రవీంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్ రెడ్డి, సాయిరెడ్డి, దాసరి మురళి, రవీంద్రరెడ్డి, నాటకరాణి వెంకట్, బాల రవి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, వై. మదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం, కొత్తపల్లి గ్రామంలో జరిగిన సోమినేని మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్స్ లో ఫైనల్స్‌లో ఎల్.ఆర్. అగ్రహారం టీం, రాజువారి చింతలపాలెం టీంపై 40 పరుగుల తేడాతో విజయం సాధించారు. శనివారం విజేతలకు సోమినేని రామయ్య మనవళ్లు మనోహర్, శ్రీనులు విన్నర్స్ టీం కెప్టెన్ వి. చిన్నాకి ప్రథమ బహుమతిని అందజేశారు. రన్నర్స్ టీం కెప్టెన్ ఇస్మాయిల్ కి సోమినేని రామయ్య చిన్న మనమళ్లు చంద్ర, వంశీలు బహుమతిని అందజేశారు. గ్రామంలో గత 20 సంవత్సరాలుగా సోమినేని రామయ్య మెమోరియల్ క్రికెట్, పోటీలు నిర్వహిస్తు వస్తూ న్నారు.ఈ సంవత్సరం దాదాపు 12 టీంలు పాల్గొన్నాయి.వేడుకగా క్రికెట్, పోటీలు జరిగాయి.బహుమతి ప్రధాన కార్యక్రమానికి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిపాటి మురళిలు పాల్గొన్నారు.



భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పచ్చిపాల శ్రీనివాసులరెడ్డికి మాతృవియోగం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పట్టణంలో కాపు వీధిలో నివాసముంటున్న సిపిఎం సానుభూతిపరుడు పచ్చిపాల శ్రీనివాస రెడ్డి తల్లి సుగుణమ్మ (84) శుక్రవారంరాత్రి 6 గంటలకు సమయంలో గుండెపోటు తో మృతి చెందారు. సుగుణమ్మ మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూల రమేష్, చంద్ర రాజగోపాల్, మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, గండవరపు శేషయ్య, ఖాజావలి, యుటిఎఫ్ ఖాజావలి, నాగిరెడ్డి, రంతుల్లా, గండవరపు బుజ్జయ్య, సుబ్బారావు, యు.వి.రమణయ్య, వవ్వేటి మల్లికార్జునరెడ్డి, కాలేషా, రమేష్, పలువురు సిపిఎం నాయకులు నివాళులు అర్పించారు. ఆమె అంత్యక్రియలు నేడు ఉదయం 9 గంటలకు కోవూరులోని వారి స్వగృహం నుంచి జరుగును.



మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ సందర్భంగా పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.పట్టణం నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవగాహన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుండి పలు ప్రధానచోట్ల నిర్వహించారు.ఈ ర్యాలీ ద్వారా పట్టణ ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కలగాలని ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటిస్తూ చెత్తను బుట్టల లోనే వేయాలంటూ కమిషనర్ నగర ప్రజలను కోరారు. పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి శుభ్రత నియమాలను పాటిస్తూ వారితో సహకరిం చాలన్నారు. కార్యక్రమంలో నగర మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-ఉలవపాడు

మండలంలోని మన్నేటికోట అడ్డరోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. వివరాల్లోకెళ్తే తిరుపతి నుంచి తిరువూరు వెళ్తున్న ఆర్టీసీ లగ్జరీ బస్సు ఉలవపాడు సమీపంలో మన్నేటికోట అడ్డరోడ్డువద్ద వచ్చేసరికి ఇంజనులో ఒక్కసారిగా మంటలు రావడం గమనించిన డ్రైవర్ బస్సును ఆపివేసి 19 మంది ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందికి దించాడు. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

రవాణా రంగాన్ని పరిరక్షించుకోవాలి

21న నెల్లూరులో సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు

రవాణా రంగాన్ని పరిరక్షించుకోవాలని సిఐటియు నాయుకులు పిలుపునిచ్చారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో మూడు రోజుల పాటు నగరంలో జరుగుతున్న సందర్భాఆన్ని పురస్కరించుకోని ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు రవాణా రంగంలో వస్తున్న మార్పులు - కార్మికుల పై వాటి ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మారుబోయిన రాజా, కె.సురేష్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సంక్షేమం కోసం కార్మికుల హక్కుల సాధన కోసం, పేద బలహీన వర్గాల అభ్యున్నతికి సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. గతంలో సిపిఎం సీనియర్ నాయకులు, దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య హాయాంలో 48 ఏళ్ల కిందట అంగరంగ వైభవంగా మహాసభలు జరిగాయన్నారు. ఆ మహాసభల అనంతరం జిల్లాలో సిపిఎం భూపోరాటాలు నిర్వహించి నిరుపేదలకు భూ పంపిణీ చేసిందన్నారు. రవాణా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నేపథ్యంలో 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మోటారు వాహన చట్ట సవరణ బిల్లును అమల్లోకి తెచ్చిందన్నారు. అందులో భాగంగా రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు, కార్మికులపై ఆర్థిక భారాలు మోపేందుకు ప్రయత్నం చేసిందన్నారు. లైసెన్స్‌లు తీసుకోవడం కష్ట తరం చేసిందన్నారు. సెన్సార్ ట్రాకింగ్ పద్ధతిని అమలు చేసేందుకు ప్రయత్నించగా రవాణా రంగ కార్మికులు వ్యతిరేకించడంతో ఆ విధానం అమలు చేయకుండా తాత్కాలికంగా నిలిపివేసిందన్నారు. రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ,ఆ రంగంలోని కార్మికులు ఉద్యమాలు, పోరాటాలకు సంబంధించిన తీర్మానాలు చేసి మహాసభల్లో ప్రతినిధుల ముందుంచేందుకు ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ కు ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజ్ఫర్ అహ్మద్ , సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.అజయ్‌కుమార్, టి.వి.వి.ప్రసాద్‌లు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఆటో, లారీ, అంబులెన్సు, మినీ లారీ, టాక్సీ , ఎస్‌డబ్ల్యూఎఫ్ తదితర ట్రాన్స్‌పోర్ట్ రంగాల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. టాక్సీ యూనియన్ జిల్లా నాయకులు మాలకొండయ్య, శ్రీనివాసులు ,లారీ సప్లయర్స్ యూనియన్ అంకయ్య ,ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి మురళి, ఆటో కార్మిక సంఘం రూరల్ అధ్యక్షులు కె.శ్యాంసన్ ఆటో జిల్లా కమిటీ సభ్యులు డి. లవణ్ కుమార్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు


కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : రవాణా రంగంలో వస్తున్న మార్పులు -కార్మికులపై వాటి ప్రభావం అనే కరపత్రాన్ని శనివారం ఇక్కడ సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈనెల 21 నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరగనున్న నేపథ్యంలో ఇక్కడ నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. సదస్సును జయప్రదం చేయాలన్నారు. కరపత్రం ఆవిష్కరించినవారిలో కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు)అధ్యక్ష కార్యదర్శులు ఎం నరసింహ, టి రమేష్, నాయకులు చెంచు రామయ్య ,జి కోటేశ్వరరావు, మహేష్, షేక్ జిలాని, ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్‌కె గౌస్ ఉన్నారు.

ముగిసిన సందడి..!

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగు ప్రజల సంస్కృతికి ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగు ముగిసింది. గత వారం రోజులుగా పల్లెలన్నీ సంక్రాంతి సందడిలో ఉన్నాయి. పండుగకు స్వగ్రామాలకు వచ్చిన ప్రజలు మళ్లీ పట్టణాలకు తిరుగుపయనమవుతున్నారు. దీంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. పండుగ నేపథ్యంలో ఇప్పటి వరకు కిటకిటలాడిని వస్త్ర దుకాణాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వలే ఈ ఏడాది క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. మరో వైపు పండుగ నేపథ్యంలో కోడిపందేల శిబిరాలు నడిచాయి. పలు శిబిరాలపై పోలీసులు దాడులు చేసి అరెస్టు చేశారు. వారి నుంచి కొద్ది మొత్తంలో నగదు రికవరీ చేశారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని నగర, రూరల్ నియోజకవర్గాల్లో టిడిపి శ్రేణులు విస్తృతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరో వైపు పండగు వారంలో వాతావారణంలో నెలకొన్న మార్పులు పలువురిని రోగాల పాలు చేశాయి. విష జ్వరాలు, దగ్గుతో ఇబ్బందులు పడ్డారు. ఇటీవల ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రకు సిఎం చంద్రబాబునాయుడు పిలుపు ఇవ్వడంతో అధికార గణం శనివారం ఆ కార్యక్రమంలో నిమగ్నమైంది. మరో వైపు ఫిబ్రవరిలో నగరంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగనున్న నేపథ్యంలో జయప్రదం చేయాలని కోరుతూ నాయకత్వం విస్తృత ప్రచారం చేస్తోంది.

వీక్షణం


ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి


నెలూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు

తెలుగు గంగ ప్రాజెక్టును ప్రారంభించి కొన్ని లక్షల ఎకరాల భూములకు నీరందించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని, అటువంటి వ్యక్తి స్థాపించిన పార్టీలో ప్రజా సేవకులుగా పనిచేసే అవకాశం తమకు దక్కడం గర్వకారణమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎపి వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య లు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. మామిడాల మధు, మైనుద్దీన్, ఎల్సి రమణారెడ్డి, కొండూరు పాల్యెట్టి, భూలక్ష్మి, రేవతి, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, బ్రహ్మం గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

33వ డివిజన్‌లో..రూరల్ పరిధిలోని 33వ డివిజన్ పొదలకూరు రోడ్డులో నందమూరి తారక రామారావు వర్ధంతిని స్థానిక టిడిపి నేతలు మన్నెం పెంచల్ నాయుడు, హజరత్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులు అర్పించారు. ఎంఎల్‌ఎ కోటంరెడ్డి తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా ఎలుగెత్తి చాటిన కారణజన్ముడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. బుజ్జయ్య నాయుడు, రమేష్ నాయిడు, అనంతనేని బాబు, శ్రీనివాసులు, బలరాం నాయుడు, నాని, రాజేష్, రమణయ్య, ఆనంద్, మౌలాలి, నిర్మలమ్మ, కళ్యాణి, ప్రసాద్, పెంచలయ్య, జనార్ధన్, బాబీ, మురుగ, చిన్న ఉన్నారు.


33వ డివిజన్‌లో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు వలేటివారిపాలెంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయులు కొట్టారు. అనంతరం కార్యకర్తలకు అల్పాహారం పెట్టారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆం జనేయులు, మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, టీడీపీ నాయకులు పరిటాల బాస్కర్రావు, వలేటి మధుసూధన్ రావు, వలేటి నరసింహం. కొంకా రమేష్, ప్రెగడ శ్రీ నివాసులు, సర్పంచ్ సాదు శ్రీలత వీరమాసు అంజయ్య, టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు ఏసి ఘనంగా " నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు అల్పాహారం పెట్టారు. గ్రామ పార్టీ అద్యక్షులు కాకుమాను ఆం జనేయులు, మండల టీడీపీ అద్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, టీడీపి నాయకులు పరిటాల బాస్కర్రావు, వలేటి మధుసూదన్రావు, వలేటి నరసింహం, కొంకా రమేష్, ప్రెగడ శ్రీనివాసులు, సర్పంచ్ సాధు శ్రీలత, వీరమోను అంజయ్య షేక్ ఖాజావళి, గుత్తా మహేశ్వరరావు, జి తిరుపతయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ధన్యాసి మాలకొండయ్య హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం ప్రారంభించారు. శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారకరా మారావు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో శాసనసభ్యునిగా పాల్గొనటం తన అదష్టమని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికి కషి చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు..ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఢిల్లీని గజగజ లాడించడమే కాకుండా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు నంద మూరి తారక రామారావు అని కొనియాడారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో 260 మంది రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారుపట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, రాష్ట్ర పార్టీ నాయకులు ఉన్నారు.


కందుకూరులో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - లింగసముద్రం :ఎన్టీఆర్ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. శనివారం లింగస ముద్రంలోని కోటయ్య సమాధి సెంటర్ లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకను నిర్వహించారు. గోపాలరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, టిడిపి నాయకులు అర్థాకుల బాబు, నీలం బ్రహ్మారెడ్డి,కండే మాలకొండయ్య, పూరిమిట్ల గురునాథం, ముత్తులూరి సుధాకర్, జంపాల శివప్రసాద్,గొల్లపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు,బొల్లినేని రమణయ్య, బోడి సురేష్ ఉన్నారు.



వివి పాలెంలో..


లింగసముద్రంలో ఎన్టీఆర్ కి నివాళు లర్పిస్తున్న గోపాలరావు